లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం

- సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్

సూర్యాపేట లీగల్ : బాధితులకు కేసు పత్రాలు అందిస్తున్న న్యాయమూర్తులు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 28 : లోక్ అదాలత్‌లో స్వతర న్యాయం జరుగుతుందని పట్టణ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్, జూనియర్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి వారు మాట్లాడారు. 900క్రిమినల్ కేసులు, 18 సివిల్, 295 మోటార్ వాహన చట్ట నిబంధనల ఉల్లంఘన వంటి వివిధ కేసుల్లో జరిమానాల ద్వారా రూ.18,85,950ను ప్రభుత్వ ఖజానాలో జమ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీరయ్య, లోక్ అదాలత్ సభ్యులు కాల్వ శ్రీనివాస్‌రావు, సైదా, బాలకృష్ణ, నాగార్జున, కృష్ణయ్య, శ్రీనివాస్‌రావు, ఎస్ఐలు, ఎక్సైజ్ సీఐ, సిబ్బంది, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సూర్యాపేటలో 2,980 కేసులు పరిష్కారం

సూర్యాపేటలీగల్ : జిల్లా కోర్టు పరిధిలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌కు మంచి స్పందన వచ్చింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.గోవర్ధన్‌రెడ్డితో ఏర్పాటైన మొదటి బెంచ్‌కు పి.శ్రీనివాస్‌రావు, ఎ.వెంకటేశ్వర్‌రావు సభ్యులుగా వ్యవహరించారు. రెండో బెంచ్‌కు సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీవాణి, జె.వెంకటేశ్వర్లు, పి.కృష్ణ, మూడో బెంచ్‌కు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కె.సురేశ్ అధ్యక్షతన ఆర్.ఉప్పలయ్య, కె.రంజిత్, నాలుగో బెంచ్‌కు మొదటి అనదపు జూనియర్ సివిల్ జడ్జి జె.ప్రశాంతిలతో కేసులకు పరిష్కారం దొరికింది. ఈ లోక్ అదాలత్‌లో మొత్తం 2,980 కేసులు పరిష్కారం కాగా మోటార్ ప్రమాద క్లయిమ్‌ల ద్వారా రూ.3కోట్లను నష్ట పరిహారంగా బాధితులకు చెల్లించారు. ప్రీ లైటిగేషన్ పరిష్కారంతో రూ.13లక్షల ఆదాయం సమకూరింది.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి ఫర్హీన్ కౌసర్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసిసోయేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యానారాయణ, న్యాయవాదులు సతీశ్, అనిల్, వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, రాజారాం నాయక్, రవి పాల్గొన్నారు.

జాలీ ఫోనిక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి : డీఈఓ అశోక్

తిరుమలగిరిలో మాట్లాడుతున్న డీఈఓ అశోక్

తిరుమలగిరి, సెప్టెంబర్ 28 : జాలీ ఫోనిక్స్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు బోధించాలని డీఈఓ కె.అశోక్ అన్నారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ క్లాసులను శనివారం ఆయన సందర్శించి మాట్లాడారు. అదే విధంగా అనంతారం మోడల్ స్కూల్‌ను సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ శాంతయ్య, మండల నోడల్ అధికారి దామర శ్రీనివాసులు పాల్గొన్నారు.

బస్సులో మరిచిపోయిన బ్యాగు అందజేత

ప్రయాణికులకు బ్యాగును అందిస్తున్న ఆర్టీసీ అధికారులు

సూర్యాపేట అర్బన్, సెప్టెంబర్ 28 : సూర్యాపేట డిపో నుంచి మహబూబ్ నగర్ బస్సులో ప్రయాణించిన గుగులోతు గీత శనివారం తన బ్యాగును బస్సులనే మరిచి పోగా అధికారులు గుర్తించి వెంటనే ఆమెకు అందించారు. ఆర్టీసీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటలో బస్సు ఎక్కిన ప్రయాణికురాలు పురుషోత్తాయిగూడెంలో దిగే సమయంలో తన వెంట తెచ్చిన బ్యాగును మరిచిపోయింది. బ్యాగును గమనించిన కండక్టర్ భవాని అందులోని వివరాలతో గీత భర్త జగన్‌కు సమాచారం అందించింది. బ్యాగులో 4 తులాల బంగారు పుస్తెలతాడు, సెల్‌ఫోన్, రూ.4200 నగదు ఉన్నాయని గుర్తించి అసిస్టెంట్ మేనేజర్ సమక్షంలో బాధితురాలి భర్త జగన్‌కు బ్యాగ్‌ను అందించారు. కండక్టర్ భవానిని మేనేజర్ సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ అభినందించారు.

అంగన్‌వాడీ ఆహారంతోనే ఆరోగ్యం : నర్సింహారావు

తుంగతుర్తిలో పోస్టర్లు ప్రదరిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 28 : అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంతో తల్లి, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, ఐసీడీఎస్ సీడీపీఓ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య అన్నారు. స్థానిక సెంటినరీ బాప్టిస్టు చర్చి ఆవరణలో జమ్మిగడ్డ సెక్టార్ అంగన్‌వాడీ సెంటర్ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో వారు పాల్గొని మట్లాడారు. కార్యక్రమంలో దాసరి నగిత, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణ ప్రాజెక్ట్ పరిధిలో జాతీయ పోషణ మాసోత్సవాలను మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ ముత్తయ్య అంగన్ వాడీలు తయారు చేసిన వంటకాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ సోమమ్మ, కౌన్సిలర్లు ఇందిరాల త్రివేణి, విజయ, సతీశ, వీర్లపాటి గాయత్రి భాస్కర్, గంగరాజు, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో పోషణ్ మాసంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీపీడీఓ శ్రీజ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అనురాధ, ప్రమీల, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఇల్లు అమ్మబడును
సూర్యాపేట 60Ft రోడ్డులో BN విగ్రహం దగ్గర, 1100 గజాల తూర్పు, ఉత్తర, దక్షిణం రోడ్డు గల ఇల్లు అమ్మబడును, వివరాలకు సంప్ర॥ సెల్:9490637036.

ప్లాటు అమ్మబడును
సూర్యాపేట, తాళ్ళగడ్డలో 356 చ॥గ, (32 ఫీట్స్/100 ఫీట్స్) 3 ఫేస్ రోడ్స్ గల ప్లాట్ అమ్మకమునకు గలదు. చ॥గ॥ 20K ఆసక్తి గలవారు సంప్ర॥9666592626.

NLG-
BUSINESS OFFER
★పెట్టుబడి పెట్టండి.. ప్రతిరోజూ సాయంత్రం లాభాలు పొందండి... వ్యాపారం చేయాలనుకునే వారికి అవకాశం. ఆఫీస్: ఎల్.బి.నగర్, హైదరాబాద్. 8897651635.
NT-338767

NLG-
WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

PLOT FOR SALE
★అబ్దుల్లాపూర్‌మెట్, లస్కర్‌గూడ, ఫిలింసిటీకి ప్రక్కన 100, 200 గజాల ప్లాట్ అమ్మబడును (నో బ్రోకర్స్). ఆసక్తిగలవారు సం॥ 9390189907.
NT-332596

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తులం బంగారం ఎప్పుడిస్తరు?

- పగటి కలగానే కాంగ్రెస్ పాలన
- కేసీఆర్‌ను దూరం చేసుకొని బాధపడుతున్న జనం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, సెప్టెంబర్ 28 : పెళ్లి చేసుకున్న ప్రతీ ఆడబిడ్డకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు.. ఎప్పుడు ఇస్తారో చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం నియోజకవర్గంలోని 372 మందికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన అందించి మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో హామీలన్నీ పగటి కల గానే మిగిలి పోతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో వారు ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేయకుండా తప్పించుకు తిరుగుతున్నారని మండి పడ్డారు. అధికారంలోకి వచ్చి పది నెలలైనా ఇప్పటి వరకు కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద రూ.లక్ష మాత్రమే ఇస్తున్నారన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం పెంచిన ఘనత కేసీఆర్‌దే నని గుర్తు చేశారు. ఆడబిడ్డలు ఇంటికి భారం కావొద్దనే ఉద్దేశంతో కేసీఆర్ కిట్, ఆరోగ్య మహిళ, బాలికలకు ప్రత్యేక గురుకులాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీ పథకం వారి పేర్లతోనే ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ నేతల మాయ మాటలు విని మోసపోయిన జనం ఇప్పుడు పశ్చాతాప్పడుతున్నారని చెప్పారు. కేసీఆర్‌ను దూరం చేసుకున్నందుకు అందరు బాధ పడుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలను కేసీఆర్ పెద్ద కొడుకులా కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేశారు. సూర్యాపేట మున్సిపల్, మండల పరిధిలో 216 చెక్కులు, చివ్వెంల మండలం 94, పెన్‌పహాడ్ 62 చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రసూల్ మృతికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి

బొడ్రాయిబజార్ : జిల్లా కేంద్రంలోని 7వ వార్డులో గల బిలాల్ మసీద్ చైర్మన్ రసూల్ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి రసూల్ భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ తాహేర్‌పాష, ఎస్.కె.బాషామియా, మున్సిపల్ కో-అప్షన్ సభ్యుడు రియాజుద్దీన్, ఉర్దూ ఘర్, షాదిఖాన చైర్మన్ కరాటే సయ్యద్, 13వ వార్డు అధ్యక్షుడు రఫి ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సామేల్

నూతనకల్ : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 55 మంది లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే మందుల సామేల్ కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతో పాటు కళల్లోనూ రాణించాలి

- మండల విద్యాధికారి సలీంఫరీఫ్

విద్యార్థి సాధిక్‌ను అభినందిస్తున్న ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడ రూరల్, సెప్టెంబర్ 28 : విద్యార్థులు చదువుతో పాటు అన్ని కళలలో రాణించాలని మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. అంతర్జాతీయ పర్యాట దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాశాఖ అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చిత్రలేఖనంలో ప్రథమ స్థానం సాధించిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎస్‌కే సాధిక్‌ను శనివారం ఆయన అభినందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి లాం దేవరాజు, ఇనన్‌చార్జి హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్, సెప్టెంబర్ 28 : స్థానిక ప్రభుత్వ పాఠశాల ఇండోర్ స్టేడియంలో ఆర్ట్ టీచర్ మాధవి అధ్వర్యంలో నిర్వహించిన ఆర్ట్ వర్క్‌షాపును మండల విద్యాధికారి సలీం షరీఫ్ శనివారం సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం మార్కండేయ, వీర బ్రహ్మచారి, పద్మ, బ్యూటీషియన్ సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

శరవేగంగా శివాలయ రాజగోపుర నిర్మాణం

సాగుతున్న రాజగోపుర పనులు

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 28 : మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో దక్షిణం వైపు నిర్మిస్తున్న రాజగోపుర నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. సుమారు రూ.55 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఐదంతస్తుల రాజగోపుర నిర్మాణ పనుల్లో భాగంగా ప్రస్తుతం బేస్మెంట్ పనులు పూర్తయ్యాయి. ఇప్పటికే ఆలయ తూర్పు, పడమర, ఉత్తర రాజగోపుర నిర్మాణాలతో నూతన శోభ సంతరించుకున్నది.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి : రామానుజ జీయర్‌స్వామి

జీయర్ స్వామికి స్వాగతం పలుకుతున్న అర్చకులు, అధికారులు

మఠంపల్లి, సెప్టెంబర్ 28 : ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రామచంద్ర రామానుజ జీయర్‌స్వామి అన్నారు. మండలంలోని మట్టపల్లి లక్ష్మీనృసింహుడి ఆలయాన్ని శనివారం ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారి ఆశీర్వచనాలను అందించారు. మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ రామనుజ జీయర్‌స్వామిని సన్మానించారు. కార్యక్రమంలో అర్చకులు తూమాటి శ్రీనివాసచార్యులు, బదిరీనారాయణ చార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, టి.రమణాచారి, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకగా అయ్యప్ప 41 రోజుల పండుగ

ప్రత్యేకాలంకరణలో అయ్యప్ప స్వామి

నేరేడుచర్ల, సెప్టెంబర్ 28 : పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో శనివారం 41 రోజుల పండుగను వేడుకగా నిర్వహించారు. పురోహితులు వెంకటరమణ శర్మ, సత్యనారాయణ శర్మ అభిషేకాలు, గోపూజ, ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి, గురుస్వామి చిన్నపల్లి శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించగా మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : మున్సిపల్ కమిషనర్

వీధుల్లో చెత్తను తొలగిస్తున్న కమిషనర్ యాకూబ్ పాష

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 28 : పట్టణ ప్రజలు పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాష అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 22 వవార్డులో శనివారం ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి చెట్లు, చెత్తను తొలగించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

విద్యార్థులకు నోట్ బుక్స్ అందిస్తున్న క్లబ్ సభ్యులు

గరిడేపల్లి, సెప్టెంబర్ 28 : మండలంలోని సర్వారం ప్రభుత్వ పాఠశాలలో నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం నోట్‌బుక్స్, పెన్సిళ్లను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, పాఠశాల హెచ్ఎం మేకల రాజారావు, మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 28 : పట్టణ టౌన్-1 ఫీడర్ కింద జాన్‌పహాడ్ రోడ్డులో 11 కేవీ విద్యుత్ స్తంభం మార్పు కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రకృతి వ్యవసాయంపై ఉచిత శిక్షణకు దరఖాస్తులు

గరిడేపల్లి, సెప్టెంబర్ 28 : మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కల్పించనున్నట్లు కేవీకే శాస్త్రవేత్త, ఇన్‌చార్జి హెడ్‌డీ.నరేశ్ తెలిపారు. మండలంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్టోబర్ మొదటి వారంలో 40మంది రైతులు, యువతకు 5రోజుల పాటు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కల్పిస్తామని, ఆసక్తి గల వారు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఏ.కిరణ్ 78939 89055 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గరిడేపల్లి, సెప్టెంబర్ 28 : మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన ముత్తినేని శ్రీనుకు ముంజూరైన రూ.58వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం టీపీసీసీ ఆర్గనైజింట్ సెక్రటరీ కటకం ఆశ రమేశ్, గ్రామ అధ్యక్షుడు నేల పట్ల వెంకటేశ్వర్లు శనివారం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులున్నారు.

జెర్సీ అందజేత

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 28 : పట్టణ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ దామెర అనంతలక్ష్మి జన్మదినం సందర్భంగా ఆమె భర్త దామెర అనిల్ కుమార్ జ్ఞాపకార్థం ఎన్ఎస్పీ క్యాంప్ పాఠశాలకు చెందిన 30 మంది క్రీడాకారులకు శనివారం దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.

డ్రగ్స్‌పై అవగాహన

అర్వపల్లి, సెప్టెంబర్ 28 : మండల కేంద్రంలోని కేజీబీవీలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, గంజాయిపై పోలీస్ కళాబృందంతో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ బాలకృష్ణ, షీటీం జిల్లా మహిళా ఎస్ఐ నీలిమ, ఎస్ఓ శిరిన్, ఎల్లారెడ్డి, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, చారి నాగార్జున పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

గరిడేపల్లి, సెప్టెంబర్ 28 : ఈనెల 29, 30వ తేదీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగనున్న రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఆసంఘం మండలాధ్యక్షుడు బాణావత్ నాగేశ్వర్‌రావు కోరారు. గరిడేపల్లి జడ్పీహెచ్ఎస్‌లో శనివారం మహాసభల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కిశోర్‌బాబు, రణబోతు రవీందర్, పిట్టా వీరస్వామి, సుందరి వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, సాయి, నాగేందర్ తదితరులున్నారు.

సాయిబాబా జన్మదినం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 28 : షిర్డీసాయి జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని సాయి మందిరాలు శనివారం భక్తలతో కిటకిటలాడాయి. అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరాలయంలో అర్చకులు శివప్రసాద శర్మ, రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు అనంతరం కాగడ హారతి నిర్వహించారు. పట్టణ వాసులు భువనగిరి అంజయ్య, గజవెల్లి వెంకటేశ్వర్లు భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ రామకోటేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, సత్యనారాయణ, నటరాజు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో మొక్క నాటిన అనంతరం మహిళా సంఘాల సభ్యులతో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 28 : మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడేందుకు అధికారులు తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నందన్‌లాల్ పవార్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం నిర్వహించిన భానుపురి జిల్లా సమాఖ్య 6వ సర్వసభ్య సమావేశంలో హాజరై మాట్లాడారు. జిల్లాలోని 579 గ్రామ సంఘాల్లో 1,82,074 సభ్యులు ఉన్నారని, పటిష్ట పుస్తక నిర్వహణ గురించి అందరికీ అవగాహన ఉండాలన్నారు. గ్రామ సంఘ నాయకులు వీరికి విధుల్లో సాయం చేయాలని, లేని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యాంకు లింకేజి ద్వారా రూ.590 కోట్లు సభ్యులకు అందించే విధంగా లక్ష్యం నిర్దేశించినట్లు తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి శిక్షణ ఇవ్వాలని, 2000 పాడి గేదెలను లబ్ధిదారులకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనతో పాటు విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచించారు. అంతకు ముందు ముందుగా మహిళలతో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో మొక్కలు నాటారు. సమావేశంలో సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, డీఆర్‌డీఓ వివి.అప్పారావు, డిప్యూటీ సీఈఓ శిరీష, అడిషనల్ డీఆర్డిఓ సురేశ్, రమణ, కృష్ణవేణి, డీపీఎం ఐబీటీ లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి : కలెక్టర్

సూర్యాపేట అర్బన్ : పెంపుడు జంతువులకు ప్రతి 6 నెలలకు ఒకసారి టీకా వేయించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత టీకాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్‌రావు, వైద్యులు జానయ్య, గోపి, కిరణ్, కృష్ణ, వార్డు కౌన్సిలర్ యాదగిరి పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : ప్రాంతీయ పశు వైద్యశాలలో ఉచితంగా వేస్తున్న రేబిస్ టీకాలను కుక్కల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ పశువైద్యాధికారి పి.పెంటయ్య అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వైద్యశాలలో ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు డాక్టర్ రవిప్రసాద్ యాంటీ రెబీస్ టీకాలు వేశారు. మండల పశువైద్యాధికారి నరేశ్, మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

- రూ.10.50లక్షలు స్వాధీనం

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 28 : సూర్యాపేటలోని పశువుల సంతలో చోరీకి పాల్పడిన పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేసి రూ. 10.50లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రవి అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. ఈనెల 16న తాజుద్దీన్ అనే వ్యాపారి పశువులను కొనడం కోసం రూ.10.50లక్షలను వెంట తెచ్చుకున్నాడు. డబ్బులను తన డీసీఎంలో పెట్టి పశువుల బేరం మాట్లాడుకోవడానికి వెళ్లి తిరిగి వచ్చి చూసే సరికి డబ్బు మాయమైంది. వెంటనే పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా విచారణ చేసిన పోలీసులు తాజుద్దీన్ డీసీఎం డ్రైవర్లు కోదాడకు చెందిన జావిద్, హయాత్ అలీ డబ్బు చోరీ చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి నగదు స్వాధీనం చేసుకొని ఇరువురిని రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, కానిస్టేబుళ్లు కృష్ణ, కరుణాకర్ ఉన్నారు.

ఏఆర్ కానిస్టేబుల్ సస్పెండ్ : ఆర్మూడ్ విభాగ